RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 17 గురువారం సంపుటి : 29 సంచిక : 88



2లో

# కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు విదేశీ పర్యటన

## స్టేట్ ఫస్ట్ విద్యార్థిని చాతుర్య ను అభినందించిన మంత్రి నారా లోకేశ్



అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్16): కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని తమ్మినేని చాతుర్య ఇంటర్మీడియట్ హెచ్ ఈ సీలో వెయ్యికి 980 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు కైవసం చేసుకుంది. మంత్రి నారా లోకేశ్ మంగళవారం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చేతుల మీదుగా తమ్మినేని చాతుర్య షైనింగ్ స్టార్ 2025 అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ విద్యార్థిని చాతుర్యను అభినందించారు. ఐఏఎస్ సాధించాలనేది తన లక్ష్యమని చాతుర్య అన్నారు.

## యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా



### చేకూరి సుబ్బారావు

– సీఎం , డిప్యూటీ సి యం, లోకేష్, ఎరిక్షన్ బాబు లకు ధన్యవాదములు తెలిపిన చేకూరి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 16) : నియోజకవర్గ నాయకులు ఎంతగానో ఎదురు చూసిన యర్రగొండపాలెం మార్కెట్‌యార్డ్ చైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు ను నియమించింది. ఈ సందర్భంగా ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి కేడర్ లో నూతన జోష్ నెలకొంది, కష్టానికి తగిన గుర్తింపు ని ఎరిక్షన్ బాబు కల్పించారని కేడర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుబ్బారావు ను పార్టీ నాయకులు అభినందించారు.

# విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

## – విద్యా సంస్థలను హెచ్చరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియ



అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రిల్ 16): జిల్లా లోని వివిధ కళాశాలల యాజమాన్యం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా మెట్రిక్ అనంతర ఉపకార వేతనములకు ప్రకాశం జిల్లా లో అర్హత కలిగిన అందరు యస్.సి./యస్.టి/బిసి /ఇ.బి.సి,మైనారిటీ విద్యార్థిని/విద్యార్థులను పరీక్షలు రాయడానికి అనుమతించకుండా, కళాశాల ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వారిని ఇంటికి తిరిగి పంపిస్తున్నారని, కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టుచున్నారని, డిటైన్డ్/డిస్కంటిన్యూ అయిన విద్యార్థులకు కూడా సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారనీ పలు దినపత్రికలలో ప్రచురిత మవుతున్నాయని,విద్యార్థుల ద్వారా సైతం పిర్యాదులు అందాయని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే కళాశాలలపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల క్రింద ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులు అయినప్పటికీ కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న అన్యాయమైన చర్యల వల్లన విద్యార్థులు తమ కళాశాల విద్యను విడిచిపెట్టి, ప్రత్యామ్నాయ జీవనోపాధిని కోరుకునేలా దారి తీస్తుందనీ కళాశాల యాజమాన్యం వారి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదనీ ఈ పద్ధతిని మార్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలను కూడా ఉల్లంఘిస్తున్నాయని, ఇంక పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ ఆంక్షలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ కొన్ని కళాశాలలు కోర్సు పూర్తయిన తర్వాత కూడా విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని తమ దృష్టికి వచ్చింది. ఈ పద్ధతి ఆమోదయోగ్యం కాదనీ ఎందుకంటే ఇది విద్యార్థుల కెరీర్ అవకాశాలను కొనసాగించే సామర్థ్యాన్ని అడ్డుకుంటుందనీ జి ఓ యం ఎస్ నం 81. సోషల్ వెల్ఫేర్ (ఎడిషన్.2) విభాగం, తేదీ 07.05.2019 లో పేరా నం. 7.2.4 నందు స్కాలర్‌షిప్‌కు అర్హులైన విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యా సంస్థలు నిలిపివేయడాన్ని నిషేధించాలని స్పష్టంగా ఆదేశించబడిందన్నారు.కావున కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్స్ వారికి తెలియజేయునది ఏమనగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద అర్హత కలిగి వున్న విద్యార్థులకు హాల్ టిక్కెట్లు జారీచేసి వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తరగతులు, పరీక్షలకు హాజరు కావడానికి అనుమతి ఇవ్వాలని , పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ మంజూరుల కోసం వేచి ఉండకుండా, కోర్సు పూర్తయిన వెంటనే విద్యార్థుల సర్టిఫికెట్లను వారికి ఇవ్వవలనీ ఆదేశించారు. ఇలాంటి చర్యల ద్వారా విద్యార్థులకు అనవసరమైన అసౌకర్యాన్ని

2లో

## కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు విదేశీ పర్యటన

**మొదటి పేజి తరువాయి**

అగ్ని ప్రతినిధి,అమరావతిఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఇవాళ రాత్రి 9 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి చేరుకుంటారు. అక్కడినుంచి విదేశీ పర్యటనకు వెళ్తారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, లోకేశ్ దంపతులు వెళుతున్నారు. ఈ పర్యటనలోనే ఈనెల 20 న చంద్రబాబు 75 వ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోనున్నారు. ఏప్రిల్ 17వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంతో కలిసి విదేశీ పర్యటనలో ఉండనున్నారు. ఏటా ఒకసారి కుటుంబంతో కలిసి కొంత సమయం విదేశాల్లో గడిపే ఆనవాయితీ పాటిస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం ఏప్రిల్ 17వ తేదీ ఉదయం ఒంటి గంటకు ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విదేశాలకు బయలు దేరనున్నారు.ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ విదేశాలకు వెళ్తున్నారు. విదేశీ పర్యటనను ముగించుకుని తిరిగి ఏప్రిల్ 21వ తేదీ అర్ధ రాత్రి అమరావతికి చేరుకుంటారు.

## విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

**మొదటి పేజి తరువాయి**

కలిగించకుండా, చదువులను అకస్మాత్తుగా ముగించడానికి దారితీయకుండా జాగ్రత్త వహించాలని పైన తెలిపినటువంటి ఆదేశాలను ఉల్లంగించిన కళాశాలలపై అవసరమైన చర్య తీసుకోవడానికి ఏ పి ఎస్ సి హెచ్ ఈ కి  యు జి సి కి సిఫార్సులు సమర్పించి కఠిన చర్యలు తీసుకొనబడతాయని, గతంలో ఎల్ ఆర్ ఆర్ సి నం. ఏ 9/54/2024ద్వారా అన్ని కళాశాలకు తెలియజేసి యున్నామని పద్ధతి మార్చుకోవాలని మరొకసారి కలెక్టర్ హెచ్చరించారు.

## పొదిలి ఏయంసీ చైర్మన్ గా సయ్యద్ ఇమామ్ సాహెబ్



అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 16): పొదిలి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా  సయ్యద్ ఇవరామ్ సాహెబ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా తనకు పదవి రావడానికి సహకరించిన మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి సయ్యద్ ఇమామ్ సాహెబ్ కృతజ్ఞతలు తెలిపారు. పొదిలి టీడీపీ నాయకులు, ఇమాం సాహెబ్ ను అభినందించారు.

## ఏసీబీ వలలో మద్దిపాడు తహసీల్దార్



అగ్ని న్యూస్,మద్దిపాడు (ఏప్రిల్ 16): మండలం లోని దొడ్డవరం వీఆర్వో ద్వారా 90,000 లంచం తీసుకుంటున్న మద్దిపాడు మండల తహసిల్దార్ సృజన్ కుమార్ ను బుధవారం  ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను తమ ఆధీనంలో ఉంచుకుని విచారణ చేపట్టారు. ఎసిబి దాడులతో మండల అధికారులు అప్రమత్తమయ్యారు.

## గిద్దలూరు నంద్యాల మార్గం లో ట్రాఫిక్ కష్టాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 16): గిద్దలూరు సమీపంలోని కృష్ణంశెట్టిపల్లి వద్ద బుధవారం కురిసిన గాలి వాన కి ప్రధాన రహదారి పై భారీ వృక్షాలు నెలకు వరిగాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించి పోయి వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నంద్యాల, గిద్దలూరు మార్గం లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## దొంగతనాలపై అప్రమత్తమైన పోలీసులు



అగ్నిన్యూస్,కొమరోలు(ఏప్రిల్16): పట్టణంలో బుధవారం పోలీసులు దొంగతనాలు అరికట్టే అంశంలో ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ఎస్ఐ నాగరాజు ఆటో మైక్ సెట్ ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలానే మీ విలువైన వస్తువులు, బంగారం, వెండి, నగదు ఇంట్లో ఉంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళరాదని పోలీసులు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు జన్మదిన వేడుకలు







అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 16): నర్సరావుపేట శాసన సభ్యులు డాక్టర్ అరవింద బాబు పుట్టిన రోజు వేడుకలు మంగళవారం రాత్రి భువన చంద్ర టౌన్ హాల్ లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఈ కార్యక్రమానికి హాజరై డాక్టర్ అరవింద బాబు కు శాలువ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే టీడీపీ నాయకులు శాసనాల వీరబ్రహ్మం కు శాలువ కప్పి సన్మానించారు. టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు జవ్వాజి వెంకట రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపి రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల క్రిష్ణ,ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.







## డెంగ్యుతో మాజి ప్రజా ప్రతినిధి మృతి

- ఆలస్యంగా వెలుగులోకీ వచ్చిన సంఘటన
- అప్రమత్తమైన అధికారులు... గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 16): మండలం లోని ఏలురు గ్రామం నుండి రెండు సార్లు సర్పంచ్ గా గెలిచిన ధర్మవరపు సుబ్బారావు డెంగ్యుతో మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగులొకి వచ్చింది.గత కొన్ని రొజులుగా అనారొగ్యంతో బాధపడుతున్న సుబ్బారావును మెరుగైన వైద్యం కొసం విజయవాడ ప్రైవేటు హస్పటల్ లో చేర్చగా వారు వివిద రకాలైన పరిక్షలు నిర్వహించారు.సుబ్బారావు ఆరోగ్యం క్షీణించి శనివారం మృతి చెందగా ఆరోగ్య పరిక్షల టెస్ట్ లు బుధవారం వచ్చాయి.డెంగ్యుతో మృతి చెందాడని తెలియడంతో వైద్య ఆరొగ్య శాఖ అధికారులు గ్రామంలో రక్త నమునాలు సేకరిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో డెంగ్యు ఉందని తెలియడంతో గ్రామస్తులు భయానికి గురవుతున్నారు.

## నూర్ బాషా (దూదేకుల) ముస్లింల పై వివక్ష తగదు



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్16): తెలుగుదేశం పార్టీకి సాంప్రదాయ బద్ధమైన ఓటు బ్యాంకు గా నూర్ బాషా/ దూదేకుల ముస్లిం కులస్తులకు నామినేటెడ్ పదవులలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందనీ రాష్ట్ర నూర్ బాషా(దూదేకుల) యువజన ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు డి పి మస్తాన్ అన్నారు.ముస్లిం మైనారిటీల లో ఒక బలమైన వర్గముగా ఉన్న నూర్ బాషా ,దూదేకుల ముస్లింలకు ఇవ్వకుండా తెలుగుదేశం ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ముస్లింలలోని ఒకే వర్గానికి కేటాయించి కనీసం ఒక్క పదవి కూడా నూర్ బాషాలకు కేటాయించకుండా అన్యాయం చేసిందని ఆయన తెలిపారు. ఎలా ఉందంటే అయినవాళ్లకు ఆకుల్లోనూ కానీ వాళ్లకు కంచాల్లోనూ వడ్డించినట్లుంది అన్నారు. నాలుగు ఎమ్మెల్యే సీట్లు, ఒక మంత్రి పదవి, ఒక ప్రభుత్వ సలహాదారు, వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర చైర్మన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, హజ్ కమిటీ చైర్మన్ మరికొన్ని కార్పొరేషన్ ల మొత్తం డైరెక్టర్లు బీసీ ఈ లో ఉన్న ఒకే వర్గం ముస్లింలకు ఇచ్చి నూర్ బాషా ముస్లింలకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న కొంతమంది ముస్లిం మైనార్టీ నాయకులు ఇచ్చేటప్పుడు సమాచారం వల్ల నూర్ బాషా వ ుస్లిం లకు అన్యాయం జరుగుతూ ఉందనీ, సి యం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు లు దీనిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి టిడిపి ఓటు బ్యాంకు గా ఉన్న నూర్ బాషా దూదేకుల ముస్లింలను కాపాడుకోవలసిందిగా కోరుతన్నామనీ ఆయన తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు వల్ల బీసీఈ లో ఉన్న ముస్లింలు అందరూ టిడిపికి దూరమవుతున్నారు. ఆ బిల్లు ప్రభావం పెద్దగా లేని కులం నూర్ బాషా దూదేకుల ముస్లిం కులం.కావున అధిష్టానం నూర్ బాషా కులానికి అధికంగా నామినేటెడ్ పదవులు ఇచ్చి టిడిపి ఓట్ బ్యాంకుగా ఉన్న నూర్ బాషా ముస్లింలను ప్రోత్సహించి వారి ఓట్ బ్యాంకును కాపాడు కోవాల్సిందిగా కోరారు. ముస్లిం మైనార్టీలకు కేటాయించే కార్పొరేషన్లలో మూడు కార్పొరేషన్లను నూర్ బాషా ముస్లిం లకు ఇవ్వాలని కోరుతున్నామని చెప్పారు. మిగిలిన మైనార్టీ కార్పొరేషన్లలో కనీసం 30 శాతం మందిని డైరెక్టర్లుగా నియమించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ హార్డ్ కోర్ అభిమానులుగా మేము చెప్పే ఈ విషయాలను గమనించాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నామని చెప్పారు.

## శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్



### సరైన పత్రాలు లేని 18 మోటార్ సైకిళ్ళు, ఐదు ఆటోలు స్వాధీనం

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్16): శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే కార్డన్ సెర్చ్ లక్ష్యమని సి ఐ సుబ్బారావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం పోలీస్ అధికారులు సిబ్బంది కలిసి బుధవారం మార్కాపురంలోని ఏకలవ్య కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్ లో పోలీస్ లు ఆయా ప్రాంతాలోని అనుమానిత వ్యక్తులు,పాత నేరస్తుల ఇళ్లల్లో, గ్రామా శివారులు, ముఖ్యమైన కూడళ్లు, పలు షాప్ లలో డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని ఐదు ఆటోలు, 18 బైకులు, మొబైల్ ఫోన్స్ మూడు స్వాధీనం చేసుకున్నారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112, 100 కు తెలియజేయాలని కోరారు.ఈ కార్డన్ సెర్చ్ లో మార్కాపురం సీఐ పి. సుబ్బారావు, మార్కాపురం ఎస్సై డాక్టర్. ఎం.రాజ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




– సీఐ సుబ్బారావు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్16): పట్టణము, చుట్టుపక్కల గ్రామాలలో ఈ మధ్య కాలంలో ఒక గ్యాంగ్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో బంగారు, విలువైన వస్తువులను దొంగతనం చేసుకొని వెళుతున్నారని సమాచారం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సిఐ సుబ్బారావు సూచించారు. ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు మార్కాపురం పట్టణ పోలీసు వారికి సమాచారం ఇచ్చినచో అట్టి ఇళ్లపై నిఘా ఉంచి వీలైతే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కెమెరాను అమర్చడం జరుగుతుందనీ, కావున సకాలంలో పోలీసులకు తెలియజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ మీ వస్తువులకు భద్రత కల్పించుకోగలరని సి ఐ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా మీ ఏరియాలలో సంచరిస్తూ ఉన్నట్లయితే వెంటనే మార్కాపురం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

## అనుమానిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




– ఎస్ఐ నరసింహ రావు

అగ్ని న్యూస్,కంభం (ఏప్రిల్ 16): కంభం పట్టణం లోని స్థానిక అర్బన్ కాలనీ వాసులతో ఎస్ఐ బి.నరసింహరావు బుధవారం సమావేశమయ్యారు. ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా వేరే ప్రాంతాలకు వెళ్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని అన్నారు.

## పోలీస్ వాహనం .. ఐషర్ బండి ఢీ






– అపాయం తప్పి ఊపిరి పీల్చుకున్న ప్రజలు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్16): మార్కాపురం మండలం చింతగుంట్ల వద్ద ప్రమాదం తృటిలో తప్పింది. మార్కాపురం నుంచి కంభం వెళ్తున్న పోలీస్ వాహనాన్ని,ఎదురుగా కంభం నుంచి వస్తున్న ఐచర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలూ కొంత మేరకు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న వారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.ఎవరికీ ఏమీ కాకపోవటంతో స్థానికులు ఊరట చెందారు ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## బాలికల వసతి గృహాన్ని మరోచోట నిర్మించాలని వినతి







అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 16): పట్టణం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ విషయంపై ఇటు విద్యార్థులకు అటు ప్రజలకు ఇబ్బంది కలగకుండా పునరాలోచన చేసి ఆ వసతి గృహాన్ని మరొకచోట నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. బుధవారం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ మండల స్థాయి అధికారులను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధిని స్వాగతిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలు ఉదయం సాయంత్రం వాకింగ్ ట్రాక్ గా క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. విద్యార్థులు శారీరిక దారుఢ్యం, ఉల్లాసానికి , మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి, క్రీడలు ఆడుకోవడానికి ఈ ప్రాంగణం ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. కాబట్టి అధికారులు ఈ విషయం మీద తగిన శ్రద్ధ వహించి విద్యార్థులకు, పట్టణ ప్రజలకు, చదువుకుంటున్న బాలికలకు ఇబ్బంది కలగకుండా మంచి వాతావరణంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు..

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అగ్ని ప్రమాదాల నివారణపై అపార్ట్ మెంట్ వాసులకు అవగాహన



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్16): అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణం లోని వివిఎస్ఆర్ ప్రెస్టేజ్ అపార్ట్మెంట్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. అపార్ట్మెంట్లోని ప్రజలకు అక్కడ సంభవించు అగ్ని ప్రమాదాల గురించి, వాటి నివారణ చర్యల గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఎలక్ట్రికల్ ఫైర్స్ గురించి,ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల గురించి వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లిఫ్ట్ ని వాడకుండా అక్కడ ఉండే మెట్ల మార్గం ద్వారా బయటికి రావాలి అని వారికి సూచించడం జరిగింది. ముఖ్యంగా గృహములలో జరుగు ఎల్పిజి గ్యాస్ ఫైర్స్ గురించి వారికి తెలియజేసి అదే విధంగా వారికి అందుబాటులో ఉన్నటువంటి సామాగ్రి సహాయంతో వాటిని వారే ఏ విధంగా ఆపివేయగలరు వారికి చేసి చూపించడం జరిగింది.అందరు కూడా వారి యొక్క గృహములలో ఎంసీబీలను వాడటం వల్ల ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా అవకాశం ఉంటుందనీ, ఎలక్ట్రికల్ వైరింగ్ కూడా తరచుగా క్వాలిఫైడ్ ఎలక్ట్రిషన్ ద్వారా తనిఖీ చేయించాలని తెలియజేసారు. నాణ్యమైన ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలనే ఉపయోగించాలని, అందరూ కూడా వారి ఇంటిలోని వస్తువులను సక్రమంగా పెట్టుకోవాలని తెలియజేయడం జరిగింది. అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఆ ప్రమాదం నుండి వారు ఏ విధంగా సురక్షితంగా బయటపడాలో వారికి డెమో చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 16): స్థానిక 12వ వార్డులోని 66 కోడ్ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే రవి కుమారి ఆధ్వర్యంలో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే రవి కుమారి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం గురించి వివరించారు. ప్రతిఒక్కరూ పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు గుడ్లు ఇతర ఆహారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ పిల్లలను చక్కగా చదువుపట్ల శ్రద్ధ కలిగించాలని సూచించారు. ఏఎన్ఎం, ఆశ, ఎం ఎస్ కె లు హాజరై బాల్యవివాహాలపై అవగాహన కల్పించి వాటి ద్వారా వచ్చే అనర్ధాలను నష్టాలను గురించి అవగాహన కల్పించారు. ఏఎన్ఎం గర్భిణులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే సుగుణమ్మ, ఏ సుశీలమ్మ, సిహెచ్ అంకమ్మ, గర్భిణులు,బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

# కారు దొంగల గ్యాంగ్ పట్ల అప్రమత్తత అవసరం - ఎస్ఐ




అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్16): కంభం, బెస్తవారిపేట, అర్ధవీడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కారు దొంగల గ్యాంగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కంభం ఎస్ఐ కే మల్లికార్జున సూచించారు.ఈ మధ్యకాలంలో పామూరు, పొదిలిలో, మంగళవారం కంభం మండలం లోని పోరుమమిల్లపల్లె గ్రామం లో ఒక గ్యాంగ్ వైట్ స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో బంగారు, విలువైన వస్తువులను దొంగతనం చేసుకొని వెళుతున్నారని తెలిపారు. ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు సంభందిత పోలీసు వారికి సమాచారం ఇచ్చినచో అట్టి ఇళ్లపై నిఘా ఉంచి వీలైతే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కెమెరాను అమర్చడం జరుగుతుందనీ కావున సకాలంలో పోలీసులకు తెలియజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ మీ వస్తువులకు భద్రత కల్పించుకోవాలని తెలిపారు.పైన తెలిపిన విధంగా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా మీ ఏరియాలలో సంచరిస్తూ ఉన్నట్లయితే వెంటనే సంభందిత పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఐఎన్ టిఎస్ఓ ఆల్ ఇండియా కాంపిటీషన్ లో శ్రీ చైతన్య విద్యార్ధుల ప్రతిభ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్16)పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఐఎన్ టిఎస్ఓ లెవెల్ టు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ఏ ఆది నారాయణ తెలిపారు. ఏడవ తరగతికి చెందిన వల్లపునేని ఆరుషి, ఐదవ తరగతికి చెందిన కడియం వెంకట ప్రదీప్ అనే ఇద్దరు విద్యార్థులు టాబ్స్ సాధించి తమ ప్రతిభ చాటారని, ప్రథమ స్థానం సాధించిన విజేతలకు సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య ఆర్ఐ సురేంద్ర, కోఆర్డినేటర్ వీరాంజనేయులు డీన్ సిహెచ్ శ్రీనివాసులు ఏవో కృష్ణారెడ్డి ప్రైమరీ ఇన్చార్జి ప్రమీల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పౌష్టిక ఆహారం తో పండంటి బిడ్డ : సీడీపీఓ సుశీల దేవి



మార్కాపురం : పట్టణం లోని ఏకలవ్య కాలనీ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ లకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సుశీల దేవి మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వల్ల పండంటి బిడ్డ కు జన్మ ఇవ్వవచ్చు అని అన్నారు. పోషక విలువలు పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో సూపర్ వైజర్ రమాదేవి, ఎఎన్ఎం,ఎడబ్ల్యుడబ్ల్యు,ఎడబ్ల్యుహెచ్, తల్లులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల కే కాదు.. ఆంధ్రులందరికీ ముద్దు బిడ్డ మన స్వర్గీయ పొట్టి శ్రీరాములు



– ఘనంగా నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు వక్కలగడ్డ

అగ్ని న్యూస్, కనిగిరి (ఏప్రిల్ 16): ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన కీ.శే పొట్టి శ్రీరాములు కేవలం ఆర్యవైశ్యుల కు మాత్రమే ముద్దు బిడ్డ కాదని,తెలుగు మాట్లాడే ఆంధ్రులందరికీ ముద్దు బిడ్డ అని ఆర్యవైశ్య సంఘం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున ఉద్ఘాటించారు. బుధవారం కనిగిరి లో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. వక్కలగడ్డ మాట్లాడుతూ తెలుగు వారందరి కోసం ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ నిరహార దీక్ష చేసి అసువులు బాసిన త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని అన్నారు.ఒకే భాష ఒకే రాష్ట్రం కావాలని,తమిళ ప్రాంతంలో తెలుగు వారు పడుతున్న ఇబ్బందులు ఇక ముందు ఉండకూడదు అని భావించి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ను ఏర్పాటు చేసేందుకు ఉద్యమించారని గుర్తు చేశారు.ఆనాటి జాతీయ కాంగ్రెస్ నాయకులు , సహకరించక పోగా, రాష్ట్ర ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రాధాన్యత ఇచ్చారని, అయినా సరే పొట్టి శ్రీరాములు మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి చనిపోయేంత వరకు తన లక్ష్యసాధన కోసం దీక్ష కొనసాగించారని కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా,తన అభీష్టానికి వ్యతిరేకంగా నాయకులు పావులు కదిపినా, తెలుగు వారందరి కోసం ప్రాణాలర్పించిన యోధుడు మన పొట్టి శ్రీరాములు అని,ఆయన మన ఆర్యవైశ్య ఆణిముత్యం కావడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు.ఆర్యవైశ్యుల ఐక్యత ద్వారా ఏదైనా సాధించవచ్చు అని గుర్తుంచుకోండని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా మనందరం ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ, సామాజిక, రాజకీయ రంగాల్లో మన స్థానాన్ని పెంపొందించు కుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా లోని పలు ప్రాంతాల ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ ను పరిశీలించిన ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



అగ్ని న్యూస్,ఒంగోలు(ఏప్రిల్ 16): భద్రతా తనిఖీల లో అనుమానిత వస్తువులను, నేరస్తులను గుర్తించటంలో,కేసుల ఛేదనలో పోలీసులతో ధీటుగా జనేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో పోలీసులతో పాటు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గల డాగ్ స్క్వాడ్ యూనిట్ ను జిల్లా ఎస్పీ సందర్శించి, డాగ్ స్క్వాడ్ యూనిట్ పరిసరాలను, అక్కడ ఉన్న వివిధ జాగిలాలను,వాటిగదులను, అందించే ఆహారాన్ని, వాటికి ఉపయోగించే వివిధ రకాల పరికరాలను పరిశీలించారు. జాగిలాలకు సంబంధించిన పలు విషయాలు గురించి డాగ్ హ్యాండ్లర్స్, ఎస్పీ కి వివరించారు. జాగిలాల ఆరోగ్య పరిస్థితిని, వాటికి అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకుని వాటి యొక్క శ్రద్ధ, ప్రతిస్పందనను పరిశీలించారు. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే నాలుగు జాగిలాలు, క్రైమ్ ట్రాకర్స్ రెండు జాగిలాలు యొక్క పనితీరును ఎస్పీ స్వయంగా పరిశీలించారు.
వేసవి కాలం దృష్ట్యా డాగ్ స్క్వాడ్‌లోని జాగిలాలకు వాతావరణం అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా జాగిలాలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఐదు కొత్త కూలర్లను అందజేశారు. మెరుగైన నేర విచారణకు దోహదపడే విధంగా జాగిలాలకు శిక్షణ ఇవ్వాలని, కొత్త మెళుకువలను నేర్పించాలని, సమయానికి ఫీడింగ్ అందించాలని, వాటి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాగ్ స్క్వాడ్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్ ఒక ముఖ్యమైన విభాగమని, నేరాల దర్యాప్తులో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో శిక్షణ పొందిన జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దొంగతనాలు, పేలుడు పదార్థాల గుర్తింపు, ప్రమాదకర ప్రాంతాలకు చేరుకోవడం, వీఐపీ ల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ జాగిలాలు అత్యంత ముఖ్యమన్నారు. నేరాలు జరిగినప్పుడు ఘటనా స్థలంలోపోలీసు జాగిలాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి నిందితులను వాసన ద్వారా పసిగడతాయని, ముఖ్యంగా స్నిఫర్ డాగ్ (వాసన చూసి పసిగట్టడం)తనిఖీ సమయంలో పేలుడు పదార్థాలు మరియు భద్రతా తనిఖీల అంశాలను కనుగొనడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేర పరిశోధనలో నేరస్తులను అదుపులోకి తీసుకోవడంలో పోలీస్ జాగిలాల పనితీరు అమోఘమైనదని, అలాంటి పోలీస్ జాగిలాలకు నిరంతరం శిక్షణ అందిస్తూ, ఉత్సాహవంతమైన విధి నిర్వహణకు సిద్ధంగా ఉంచాలని డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్స్ ను ఆదేశించారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ వెంట ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# ఏ.ఐ.యూ పెన్ కాక్ సిలాట్ పోటీలలో ఏ.కే.యూ విద్యార్థికి బంగారు పతకం

- పతక విజేత ప్రేమ్ కుమార్ కు అభినందనలు తెలిపిన వి.సి,రిజిస్ట్రార్ తదితరులు
- అఖిల భారత స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రేమ్ కుమార్ కు అభినందనలు తెలిపిన ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల కరస్పాండెంట్,అధికారులు

అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రిల్ 16): అఖిల భారత స్థాయిలో కర్నాటక రాష్ట్రం లోని నార్త్ బెంగుళూరు యూనివర్శిటీ నందు ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పెన్ కాక్ సిలాట్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున పాల్గొన్న పురుషుల జట్టులో కే.ప్రేమ్ కుమార్ తన ఆటలో క్రీడా నైపుణ్యాన్ని,అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. తొలి సంవత్సరం లోనే ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన క్రీడాకారులు అఖిల భారత స్థాయిలో జరిగిన క్రీడల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి ఏ.కే.యూ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేయడం పట్ల ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరి బాబు తదితరులు బుధవారం సాయింత్రం హర్షం వ్యక్తం చేశారు. పెన్ కాక్ సిలాట్ పోటీలలో అత్యుత్తమ ఆటను ప్రదర్శించి అఖిల భారత స్థాయిలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న ప్రేమ్ కుమార్ ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలోని ఒంగోలు నగరం నందు గల ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో ఎల్.ఎల్.బి మొదటి సంవత్సరం చదువుతున్నారు. తొలి ప్రయత్నం లోనే ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి బంగారు పతకాన్ని అందించి క్రీడల్లో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కీర్తి ప్రతిష్టలను అఖిల భారత స్థాయిలో ఇనుమడింప జేసిన పెన్ కాక్ సిలాట్ బంగారు పతక విజేత కే.ప్రేమ్ కుమార్ ను ఏ.కే.యూ వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి డీన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి.సోమశేఖర,ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకుడు అడపాల. వెంకటేశ్వర్లు, ఏ.కే.యూ టీము సెలక్షన్ కమిటీ సభ్యులు జి.సాయి సురేష్, పెన్ కాక్ సిలాట్ కోచ్ వంశీ తదితరులు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు. అదే విధంగా పతక విజేత ప్రేమ్ కుమార్ ప్రస్తుతం ప్రస్తుతం చదువుతున్న ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల చైర్మన్ డాక్టర్ కే. నరసింగరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సి.వి. రామ కృష్ణా రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే.నటరాజ కుమార్ లతో బాటు సిబ్బంది తదితరులు ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు.












Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)